# పల్లె

## నానీలు



కూకట్ల తిరుపతి

# పల్లె నానీలు

కూకట్ల తిరుపతి

ప్రచురణ :

లక్ష్మీసాయి ప్రచురణలు

గ్రా॥ మద్దికుంట, మం॥ మానకొండూర్,
జి॥ కరీంనగర్-505 505.

# పల్లె నానీలు

రచన :
కూకట్ల తిరుపతి, సెల్ : 9949247591

ప్రథమ ముద్రణ :
జూన్, 2007

రేఖా చిత్రాలు :
అన్నవరం శ్రీనివాస్, సెల్ : 9441559068

వెల : రూ॥ 30/-

ప్రతులకు :
శ్రీమతి కూకట్ల లక్ష్మి
ఇ.నం. 1-33, మద్దికుంట,
మం॥ మానకొండూర్, జి॥ కరీంనగర్-505 505.
సెల్ : 9848366098, ఫోన్ : 0878-2271587

విశాలాంధ్ర బుక్ డిస్ట్రిబ్యూటర్స్, హైదరాబాద్ అన్ని శాఖలు

డిటిపి :
చెల్లోజి రాజ్‌కుమార్, సెల్ : 9849264524
కస్తూరి లేజర్ గ్రాఫిక్స్, కరీంనగర్.

ముద్రణ :
ఆండాళ్ ప్రెస్, కరీంనగర్.
ఫోన్ : 0878-2230610

ప్రచురణ :
లక్ష్మిసాయి ప్రచురణలు, మద్దికుంట.

ప్రచురణల సంఖ్య : 03

# తల్లడిల్లిన పల్లె నానీలు

**డా॥ ఎన్. గోపి**



కుమ్మరి సారె
తిరగడం లేదిప్పుడు
స్టీల్ ప్లాస్టిక్‌ల
కొత్త చప్పుడు

పల్లెల్లో చేతి వృత్తులు అదృశ్యమై పోయినందుకు కూకట్ల తిరుపతి గుండెచప్పుడు ఈ నానీల ద్వారా విన్పిస్తుంది. ఈ చేతివృత్తులు దెబ్బతినటం ఇది మొదటిసారేం కాదు. 17వ శతాబ్దంలో చేతివృత్తుల వారు ఎక్కువగా దెబ్బతినటం ఆ కులాల్లోంచి వెలువడిన భావావేశాన్ని బ్రహ్మంగారి లాంటి వేదాంతులు ప్రతిబింబించటం యాదృచ్ఛిక ఘటన కానే కాదు. అదొక బృహత్ నైరాశ్యం నుంచి ఉప్పతిల్లిన సామాజిక, తాత్త్వికభావధార. సరిగ్గా అటువంటి మహానేపథ్యాన్నే గోరటి వెంకన్న తన 'పల్లె కన్నీరు పెడుతుందో' అన్న గొప్పపాటలో మహదావేదనతో వర్ణించాడు.

భారతదేశం లాంటి అనేక దేశాల్లో పారిశ్రామికీకరణ ప్రవేశించి సంప్రదాయ వృత్తులను సర్వనాశనం చేసింది. తిరుపతి నానీల్లో ఆ బాధ స్పష్టంగా వ్యక్తమైంది. గోరటి వెంకన్న పాట ప్రభావం ఇతనిపై ప్రత్యక్షంగా పడిందని చెప్పలేను గాని వెంకన్నపాట కల్పించిన బృహత్ క్యాన్వాసుపైన చిత్రించిన వ్యథాభరిత రక్తచిత్రాల్లా ఉన్నాయి. కుండలుపోయి, అల్యూమినియం పాత్రలు, వాటికితోడుగా ప్లాస్టిక్ వస్తువులు, ఇలా గతాన్ని ధ్వంసం చేస్తూ వర్తమానం భవిష్యత్తులోకి దూసుకుపోతున్న సన్నివేశంలో ఉన్నాము. ఇటువంటి కవిత్వాన్ని విప్లవకారులు ఎలాతీసుకుంటారో తెలియదుగాని జీవితచిత్రణ అంటే ఇదే. విప్లవాన్ని కీర్తించినంతగా దానికి మూలమైన పల్లెబతుకుల కథలు, వెతలు తగినంతగా చిత్రితం కాలేదనిపిస్తున్నది. కాని ఇప్పుడు ఉత్తర తెలంగాణా నుంచి వెలువడుతున్న నానీలు ఆపని చేస్తున్నాయని నా అభిప్రాయం.

తిరుపతి నానీలు నూటెంకి రవీంద్ర, జిందం అశోక్‌ల లాగా పల్లెకు నిబద్ధమై రాసినవి అమాయకమైన పల్లీయసంవేదనను గుండెకు గుచ్చుకునేటట్టుగా రాసిన నానీలు ఇందులో కొల్లలుగా ఉన్నాయి. తిరుపతికి కవిత్వం గురించి కచ్చితమైన అభిప్రాయాలున్నాయి.

నా దృష్టిలో
సంపూర్ణ కావ్యం
చెమటచుక్కలను
లెక్కించిందే

పల్లె నానీలు

శ్రమైక జీవనాన్ని పట్టించుకోనిది కవిత్వమే కాదంటున్నాడు తిరుపతి

**వాదాలు**
**వస్తు శిల్పాలు ఏవైనా**
**శ్రామిక వర్గ దృక్పథం**
**నా నానీల లక్ష్యం**

అనికూడా నిర్ద్వంద్వంగా స్పష్టం చేస్తున్నాడు. అంతేకాదు ఆధిపత్య భావాలపైన ధిక్కారమూవుంది.

**దొరల పిలుపంటే**
**ఓరీ, ఓసీనే**
**పాలేర్లేమో**
**అయ్యాఅమ్మా అనాల్నా!?**

ఓరీ, ఓసీలను చిన్నప్పుడు వాచకాల్లో సంబోధనా ప్రథమా విభక్తిగా చదువుకున్నాము. అప్పుడు వీటి మతలబు అర్థమయ్యే వయస్సు కాదు.

సరిగ్గా లెక్కబెట్టలేదుగాని తిరుపతి నానీలు తొమ్మిదో దశకంలోకి ప్రవేశిస్తున్నాయి. నానీగ్రంథాలు శతసంఖ్యవైపు పరుగులు తీస్తున్నాయి. ఈ యేడాది సెప్టెంబరులో హైదరాబాద్‌లో జరుగబోయే నానీల దశాబ్ది ఉత్సవాల్లో శతాధిక గ్రంథ ప్రదర్శన జరిగినా ఆశ్చర్యం లేదు.

పల్లె జీవన చిత్రాన్ని ఆర్తితో వర్ణించిన ఈ నానీలకు పబ్బతి పట్టి అక్కున చేర్చుకుంటున్నాను.

**డా॥ ఎన్. గోపి**
కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత
మాజీ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం
డీన్., ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఇ.నం. 13-1/5బి, శ్రీనివాసాపురం,
రామంతపూర్, హైద్రాబాద్-13.
సెల్ : 9391028496

# "ఎత్తుమీదున్న తిరుపతి మరింత ఎదగాలి"



డా॥ నలిమెల భాస్కర్

కూకట్ల తిరుపతి ప్రతిభావంతుడైన యువకవి, లోగడ ఇతని కవిత్వ పుస్తకాలు రెండు వచ్చినట్లున్నాయి. నేను ముందుమాటలు రాసినట్లు గుర్తుంది. ఇప్పుడు ముచ్చటగా మూడో పుస్తకం తీసుకొస్తున్నాడు. ఇదీ కవిత్వమే! ఈ పుస్తకం పేరు పల్లెనానీలు దీనిక్కూడా ఏవో రెండు మాటలు నానుండి ఆశీస్తున్నాడు ఈ కవి. చూద్దాం:

క్రౌంచ పక్షి శోకం నుండి శ్లోకం పుట్టింది. పుష్ప'విలాపం' జంధ్యాల పాపయ్యశాస్త్రి చేతిలో పద్యమై ప్రభవించింది. అంతకు మునుపు తెలంగాణలో కోదాటి రామకృష్ణారావు గారు అనుకుంటాను, తన వృక్ష విలాపాన్ని గోలకొండ కవుల సంచికకు పద్యాలుగా రాసి పంపించారు. ఈ లోకంలో శోకం ఉన్నంతకాలం, విలాపం ఉన్నంతకాలం శ్లోకాలూ, పద్యాలూ వాటికి వాహికలవుతాయి. శ్రీశ్రీ కార్మికధీరుల కన్నుల నిండా కణకణమండే విలాపాగ్నులకూ, గలగల తొణకే విషాదాశ్రులకూ ఖరీదు కట్టే షరాబు లేడంటూ తన ప్రతిజ్ఞను గీతరూపంలో రాశాడు. మొత్తానికి అటువెట్టి ఇటువెట్టి ఈ లోకంల ఏడ్పు ఉన్నంతకాలం, పల్లెల్లో కష్టజీవులు సోకం బెట్టుకోని ఏడ్చినంతకాలం శ్లోకాదులు ఉంటాయి. అయితే ఒకనాడు కవిత్వం శ్లోకంగా రూపుదాల్చితే, మరొకనాడు వేరొక్క భాషలో పద్యమై ప్రభవించింది. మళ్ళీ మన భాషలోనే కవిత్వం పాటలా, వచనకవితలా, నానీలా, హైకూలా అనేక రూపాలను ఆశ్రయించింది. అయితే ఇవాళ "నానీ" తెలుగు కవిత్వానికి ఒక అద్భుతరూపం. అదొక ప్రవేశద్వారం. మామూలు మనుషుల్ని కూడా కవిత్వీకరిస్తున్న గొప్ప అందమైన స్వాగత తోరణం. కూకట్ల తిరుపతికి కవిత్వ సారమ్మీద ఎంత ప్రేమో, రూపమ్మీద కూడా అంతే మమకారం. అందుకే ఈ దశాబ్దిని ఏలుతున్న నానీల రూపంలోకి తన సారాన్ని ఒంపుతున్నాడు.

**సమానత్వమంటే / తలాపు మడి ఎండవెట్టి / కాళ్ళకట్టది / పారిచ్చుడా!** అంటూ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చుతున్నాడు. ఈ కవికి సమాజం పట్ల స్పష్టమైన అవగాహన వుంది. రాజకీయాల పట్ల 'ఎఱుక' వుంది. సమానత్వం అన్నా, సమైక్యత అన్నా... అది యితరుల ప్రయోజనాల్ని దెబ్బతీయడమే అంటున్నాడు. ఈ సమైక్యతా నమూనానూ, ఈ అభివృద్ధి నమూనానూ తిరుపతి ఆమోదించలేకపోతున్నాడు. పల్లెలో పుట్టిపెరిగిన తిరుపతికి దృష్టినైశిత్యం ఎలా వుందో క్రింది నానీ ఎత్తి చూపుతుంది.

**నల్లరేగడి / ఎర్ర బడ్డది / ఎగిలివారంగ / ఎదురుకాల్వులు మరి, ఎప్పటి చిప్పా / ఎనుగులో లేదు / అప్పుతేను / అమెరికా పట్టుకెళ్ళింద్రు** ఇదీ కూకట్ల కవిత్వం. "ఎప్పటి చిప్ప ఎనుగులనే" అని తెలంగాణ సామెత ఇప్పుడు ఆ చిప్పకూడా ఆచూకీ లేకుండా పోయింది. మన పాలకులు "అప్పుదేహీ" అంటూ అమెరికాకు వెళ్ళారట! అందరు మాట్లాడే మాటల్నే కొంచెం వక్రోక్తితో మాట్లాడితే కవిత్వం అయితది. వాచ్యం కవిత్వం కాదు కదా! లోకోత్తరంగా చెప్పినా, కప్పి చెప్పినా... కవిత్వం.

**జొన్నకంకి పై / వలసవాదపు పిట్ట / వడిసెల పట్టి / గురిచూసికొట్టు...** అంటున్నాడు తిరుపతి. వడి (వేగం)తో వెళ్ళే శిల (రాయి)ను వడిసెల అంటాం. అది రువ్వడిగ (రువ్వు+వడి) వెళ్ళి వలసవాదపు పిట్టకు తాకాలట! వలసవాదపు పిట్ట అంటే ఆంధ్ర దోపిడీ వర్గాల ప్రతినిధి అయినా కావాలె, లేదూ అమెరికా పిట్ట అయినా కావాలె. ఇంక జొన్నకంకి మొత్తం తెలంగాణకు మంచి ప్రతీక.

**"పెళ్ళిరోజులు / జరుపుకోవడం / అరువు సంస్కృతికి / ఎరువు వేయడం...** నాకు నచ్చిన నానీల్లో యిది ఒకటి. ఎల్.పి.జి. పుణ్యమా అని అంతా వుత్త గ్యాస్... లేదూ ట్రాష్... సర్వేసర్వత్రా సామ్రాజ్యవాద విష సంస్కృతి, మ్యారేజ్‌డేలు, వాలంటైన్ డేలు, న్యూయియర్‌డేలు, మదర్సుడేలు... ఒక్కటేమిటి తిండి, కట్టుబొట్టూ... అన్నింటా దిక్కుమాలిన పడమటి సంధ్యారాగమే! ఒకప్పుడు ప్రాచ్య సంస్కృతి అంటే ఎన్ని గౌరవాదరాలు! ఇప్పుడంతా అప్రాచ్యం. అప్రాచ్యం...

**లగ్గమయిందే మొన్న / ఇయ్యాల పీనుగైందా / పైసల లొల్లే / పానం మింగింది.** వరుని మనస్సు డబ్బులపై లగ్నమైతే యింకేం జరుగుతుంది? తెల్లవారి లేస్తే చాలు ఎన్ని విషాదపక్షాలతో వచ్చి వాలుతుంది పత్రికావిహంగం! ఏ ఈకకు చూసినా నెత్తురు మరకే! ఇంకా ఈ నానీని ఈకకు ఈక తోకకూ తోక యిడమరిశి చెప్పాల్నా?

**కచ్చురం కూశై / పొయ్యిల గాలినా / కలలోకొస్తాంది / కండ్లల్ల మెరుస్తాంది...** కూకట్ల తిరుపతి రాసిన ఈ నానీ నాకు మాటిమాటికి కండ్లల మెరుస్తున్నది. ఇంధనం లేకుండా నడిచిన మన పేదల పల్లెటూరి ప్రయాణవాహనం కూశై పొయ్యిల గాలిపోయింది. ఆ జ్ఞాపకం తిరుపతికి కలలోకి వస్తూఉంటుందిట! కచ్చురంల ప్రయాణం చేసి వచ్చింతర్వాత ఒకటిరెండు రోజుల్దాకా ఎడ్లమెడల గంటల చప్పుడు చెవులల్ల వినబడేది! అన్ని పొయినయి.

కూకట్ల తిరుపతికి తెలంగాణా భాషా సంస్కృతుల పట్ల మక్కువ ఎక్కువ. అవి గునుగు పూలంత స్వచ్ఛమనీ, సొక్కమనీ ఓ నానీ రాశాడు.

**మతం / మంచినే పంచి వుంటే / శాంతిపూర్తిగా / సామాధెట్లాయెను?** ఈ ప్రశ్నకి ఏ మతాచార్యుల దగ్గర జవాబు వుంది? రెండు ప్రపంచ యుద్ధాల్లో మరణించిన జనం కన్నా ఎక్కువ మంది మతయుద్ధాల్లో చనిపోయారన్నది మనం జీర్ణించుకోలేని పచ్చి నిజం. మనిషిని, నిలువెత్తు మానవుణ్ణి మరచిన మతం... అది ఏ మతమైనా మన అభిమతం కాదు. అందుకే తిరుపతి కుహనాభక్తుల పట్ల మరోచోట తన ధర్మాగ్రహాన్ని ప్రకటించాడిలా: **గోమార్లై / పేదల నెత్తురు తాగుడు / గుండ్లు కొట్టుకొని / భక్తివాగుడు.** మల్ల తెలుగునాట భక్తిరసం తెప్పలుగా పారుతోంది" అన్న గజ్జెల మల్లన్న యాదికి వస్తలేడా? ఇది మొద్దువారిన వ్యవస్థ. ఎన్ని శస్త్ర చికిత్సలు చేస్తే బాగుపడుతుందో మరి!

కూకట్ల తిరుపతి నిరుద్యోగులపై సహానుభూతితో ఓ చక్కని నానీ రాశాడు అది : **నిరుద్యోగుల / చిరకాల స్వప్నం / ఐదు వేళ్ళు / నోట్లోకి పోవడం.** ఐదువేళ్ళు నోట్లోకి పోవాలంటే అక్షరాలా ఆ ఐదువేళ్ళతో ఎన్ని వేనవేల నోట్లు పైరవీకారుల జేబుల్లో వుంచాలో!

**పంటభూమిల / నాగలికి పక్షవాతం...** నన్ను బాగా కదిలించిన నానీ. నాగలి మన ఆకలిని పోగొట్టిన గొప్ప పనిముట్టు. అన్ని నాగరికతలూ ఈ నాగలి కథల్లోంచే పుట్టాయి. అయినా దానికి పార్శ్వవాయువూ, పక్షవాతమూ.

ఈ కవి తెలంగాణా పల్లెల్లో పుట్టిపెరిగినవాడు. దొరలూ, భూస్వాములూ, పటేండ్లూ, బాపులూ,... తెలంగాణ పల్లెల్ని చిల్లంకల్లం జేసిన సంగతి తెలుసు. తిరుపతికి రాజకీయ స్పృహ ఉన్నది.

కూకట్ల తిరుపతికి మంచి భవిష్యత్తు వుంది. తెల్లవారి పేపర్లో పేరు చూసుకోవడాలూ, ఫోటోలూ, సన్మానాలూ, సభాకండూతులూ మొదలైన దురలవాట్లు దగ్గరికి రాకుండావుంటే ఈ కవికి ఉజ్వలమైన భవిష్యత్తు వుంది. కవిత్వం నిష్కామకర్మయోగం, కవి నిరంతర ధ్యాననిమగ్నుడు, ఆ ఎత్తుకి తిరుపతి ఎదగాలని అభిలషిస్తూ... విరమిస్తున్నాను. తిరుపతే (తిరుమలే) ఎత్తు. అది మరింత పెరగాలి.

**డా॥ నలిమెల భాస్కర్**
బహుభాషావేత్త
తెలుగు ఉపన్యాసకులు,
ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల,
కరీంనగర్.

ఇ.నం.
సప్తగిరి కాలని,
కరీంనగర్.
ఫోన్ : 0878-2268522

# అభినందనలు

**దాస్యం సేనాధిపతి**



వర్ధమాన యువకవి శ్రీ కూకట్ల తిరుపతి రచించిన 'పల్లెనానీలు' గ్రంథంలోని కవితలన్నీ ఆయన వేదనకు ప్రతిబింబంగా నిలుస్తాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో పల్లెలు తల్లడిల్లుతున్న వైనాన్ని నానీల రూపంలో అక్షర బద్ధం చేసిన తీరు అభినందనీయం! సంక్లిష్టతకు తావివ్వకుండా... సరళమైన భాషలో కవి వెలువరించిన భావాలు ఆయన సహృదయతను చాటుతున్నాయి. కవి యొక్క సామాజిక స్పృహకు అద్దం పడుతున్నాయి. చక్కని కవిత్వాంశతో వ్రాయబడిన నానీలు పాఠకులను ఇట్టే ఆకట్టుకుంటాయి. ఈ గ్రంథంలోని నానీలు చాలా వరకు ప్రపంచీకరణ అనర్థాలు, తెలంగాణ భాషా సంస్కృతి, భారతీయ ఆచార వ్యవహారాలు, రైతులు మరియు నేతన్నల వ్యథలను తెలియజేసేలా మలచబడినాయి.

నేడు సాహితీలోకంలో ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తున్న నానీల ప్రక్రియకు నిండు బలాన్ని చేకూర్చేలా... కవి కూకట్ల ఇందలి నానీల ద్వారా తన కవితా పటిమను నిరూపించుకున్నారు. నానీలు అసలు కవిత్వమే కాదని అనే వారికి ఈ నానీలు సమాధానం ఇచ్చేలా... కవి శ్రద్ధచూపిన తీరు ప్రశంసనీయం! ఇందులోని అన్ని నానీల్లో శిల్పం, కవిత్వాంశ బాగా ఉందని చెప్ప లేము. కానీ చాలా వరకు చక్కని భావుకతతో నానీలు వ్రాయడంలో కవి సఫలీకృతులైనారనడంలో సందేహం లేదు.

**నీలాంబరి**
**నీటినిస్తేనే గదా!**
**భూదేవికి**
**సిల్కుపచ్చ చీర** అంటూ కవి తన కవితా శక్తిని ప్రదర్శించుకున్నారు

ప్రపంచీకరణ ధాటికి పల్లెలు చిల్లం కల్లం అవుతున్న విషయాన్ని తిరుపతి నానీల్లో బంధించిన తీరు బాగుంది.

**కుమ్మరి సారె**
**తిరగడం లేదిప్పుడు**
**స్టీల్, ప్లాస్టిక్‌ల**
**కొత్త చప్పుడు...** అంటూ తన
ఆవేదనను వ్యక్త పరిచారు. మరోచోట...

**చెదిరిన**
**చేతి వృత్తులు**
**ప్రపంచీకరణ దూసిన**
**చురకత్తులు...** అని అంటారు
తరిగిపోతున్న పశు సంపదను ప్రస్తావిస్తూ...
**ఏమైంది**
**ఊరబర్ల జాతర**
**అయ్యన్నీ**
**అల్కాబీర్‌లో పాతర...** అంటూ

నడుస్తున్న చరిత్రను తెలియ జెప్పారు.

భారతీయ సంస్కృతిపై తన మమకారాన్ని చాటుతూ... పాశ్చాత్య సంస్కృతిని విడనాడాలని కవి హితవు పలికారు.

**పెళ్ళిరోజులు**
**జరుపుకోవడం**
**అరువు సంస్కృతికి**
**ఎరువు వేయడం...** అని నేటి లోకం

పోకడపై ధ్వజమెత్తారు.

తిరుపతికి తెలంగాణపట్ల, తెలంగాణ పండుగల పట్ల మమకారం ఉన్నట్లు ఈ గ్రంథంలోని కొన్ని నానీల వల్ల తెలుస్తున్నది.

**మనదంతా**
**ఒకటే తండ్లాట**
**తెలంగాణరాష్ట్రం**
**తెల్లగోలుగావాలె!** అంటారు

అలాగే...

**తెలంగాణ సంస్కృతికే**
**తలమానికం**
**తీరొక్క పూలతో**
**పేర్చిన బత్కమ్మ** అంటూ... మరోచోట

**గునుగు పూలంత**
**స్వచ్ఛం...**
**తెలంగాణ భాషా**
**సంస్కృతులు సొక్కం...** అని తెలంగాణ పట్ల
తనకున్న గౌరవ భావాన్ని వ్యక్త పరిచారు.
నేడు కరెంట్ కోతతో రైతన్నలు
పడుతున్న కష్టాలను ఏకరువు పెడుతూ...
**గుడిసెల్లో**
**పిల్లగాండ్ల గిలగిలేది?**
**రైతులది**
**కరెంట్‌తో కాపురాలే...** అని
చమత్కరించారు
**అతకని పోగు**
**మగ్గం బతుకు**
**మర మగ్గం**
**పేగునే తెంపే...** అని నేతన్నల నేటి దీన స్థితిని తెలియజెప్పారు

ఈ గ్రంథంలో ఇలా... అనేక నానీలు కవి యొక్క సృజనాత్మకతను చాటుతున్నాయి. మానవత్వం కోసం ఆరాటపడే కూకట్ల తిరుపతి తన గుండె చప్పుళ్లను నానీల రూపంలో వినిపిస్తున్న సందర్భంగా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

**దాస్యం సేనాధిపతి**
యం.కాం., బి.ఇడి.
కవి, రచయిత, సాహితీ విమర్శకులు
ప్రిన్సిపాల్
ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లి
సెల్ : 9440525544

యం.ఐ.జి-2-90,
ఎ.పి.హెచ్.బి. కాలనీ,
కరీంనగర్-1.

సమానత్వమంటే!
తలాపు మడి ఎండవెట్టి
కాళ్ళకట్టది
పారిచ్చుడా!

దొరల పిలుపంటే
ఓరీ, ఓసీ నే
పాలేర్లేమో
అయ్యా, అమ్మా అనాల్నా!

బస్టాండులో
ఆటోల అడ్డా!
ఎఱ్ఱబస్సు
ఎవరికీ పట్టని బిడ్డ



ఏడ్చి యేడ్చి
నోరు పిడుచగట్టింది
నమ్ముకున్నోడు
నట్టేట ముంచిండు

రాక్షస బల్లిలా బల్సిన
ప్రొక్లేయిన్ !
రోజు కూలీని
పొట్టన వెట్టుకొంది

నోట్ల కట్టలు
మద్యం యేరులై పారుతందా ?
జరా ! పైలం
ఓట్లు కొట్టుకుపోతై !



ఎప్పటి చిప్పొ
ఎనుగులో లేదు
అప్పుతేను
అమెరికా పట్టుకెళ్ళింండ్రు !

గొడ్డూ గోదల్లేక
ఊరు గొడ్రాలైందే !
యాదికత్తే
పానమవిసిపోతది !

కార్ల దుమ్ము
పల్లెను కప్పింది !
ఎన్నికల లొల్లి
మల్ల సురవయ్యింది గద!



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Palle+Naneelu**

* * *